భక్తిశ్రద్ధలతో దుర్గామాత హోమం



రామగిరి, అక్టోబర్ 15 (అక్షరం న్యూస్) :

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సెంటినరీకాలనీలోని జోన్-1లో శ్రీ దుర్గా గాయత్రి కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత హోమం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమంలో పాల్గొన్న భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. వేదమంత్రాల నడుమ నిర్వహించిన హోమంతో ఉత్సవ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని భక్తితో కొలుస్తూ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఉత్సవాల సందర్భంగా స్థానికంగా భక్తి వాతావరణం నెలకొంది.

లలితా దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /అక్టోబర్ 15/అక్షరం న్యూస్:

మండల కేంద్రంలోని ఉమా పృథ్వీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు భక్తులకు లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు.ఆలయ అర్చకులు సురేష్ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే అమ్మవారికి విశేష అభిషేకాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పమాలలు, విశేష ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు బెల్లంకొండ పుల్లయ్య శాస్త్రి, సత్యవతి దంపతులు అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భక్తులందరిపై లలితా దేవి అనుగ్రహం సదా ఉండాలని ఆకాంక్షించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ఆలయ ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

జన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని గజమాలతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఆశాజ్యోతి, బడుగు బలహీనవర్గాల నాయకులు ఆరెకపూడి గాంధీ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సరసమైన విద్యుత్ సరఫరా, ఇంధన నిల్వతోనే ఇంధన భద్రత

- **ఎన్‌టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్**

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : దేశ ఇంధన భద్రతకు సరసమైన ధరలకు నిరంతర విద్యుత్ సరఫరా, ఇంధన నిల్వ వ్యవస్థల అభివృద్ధి, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం కీలకమని ఎన్‌టీపీసీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ పేర్కొన్నారు.న్యూఢిల్లీలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 20వ భారత ఇంధన సదస్సులో ఆయన మాట్లాడుతూ, దేశ ఆర్థికాభివృద్ధితో పాటు కృత్రిమ మేధ, సమాచార కేంద్రాలు, శీతలీకరణ అవసరాల కారణంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతోందన్నారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.విద్యుత్ ఉత్పత్తిలో థర్మల్ విద్యుత్తుకు ప్రాధాన్యమివ్వాలా, పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యమివ్వాలా అన్నదానికంటే, అవసరమైన సమయంలో సరసమైన ధరకు విద్యుత్ అందించడం ముఖ్యమని గురుదీప్ సింగ్ అభిప్రాయపడ్డారు. దేశ విద్యుత్ అవసరాలను తీర్చడంలో బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కీలకంగా కొనసాగుతుండగా, సౌర, పవన విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి ఇంధన నిల్వ వ్యవస్థలు అవసరమని వివరించారు.విద్యుత్ సరఫరాలో స్థిరత్వం, డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తిని నిర్వహించేందుకు గ్రిడ్ సామర్థ్యాన్ని పెంచడంతోపాటు, ఇంధన నిల్వ సాంకేతికతల్లో పెట్టుబడులు పెంచాలని సూచించారు. విద్యుత్ రంగానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం ద్వారా దేశ ఇంధన భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..



ఆంజనేయులు సాగర్ శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గం మూడు పర్యాయాల ఎమ్మెల్యేగా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ప్రజానాయకుడికి ఆంజనేయులు సాగర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రజానాయకుడు ఆర్కెపూడి గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్కెపూడి గాంధీ ప్రజల నమ్మకాన్ని, అభిమానాన్ని చూరగొన్న నాయకుడిగా గుర్తింపు పొందారు. పేదల సంక్షేమానికి అండగా నిలుస్తూ, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ, ప్రజాసేవనే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న గాంధీ నాయకత్వం శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి మరింత బాటలు వేయాలని ఆకాంక్షించారు.

కాజిపల్లిలో దుర్గామాతను దర్శించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక్ హరి



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : రామగుండం నియోజకవర్గంలోని 23వ డివిజన్ కాజిపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యూత్ కమిటీ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక్ హరి దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్, మేకల శ్రీనివాస్, సలేంద్ర శ్రీనివాస్, లవ్ కుమార్, మేకల సతీష్, మేకల శ్రావణ్, మేకల కొమరయ్య, సిలివేరి రమేష్, బైరం కుమార్ బాబు, కుమార్, కావటి గణేష్, సత్యం, భవానీమాతలు, తదితరులు పాల్గొన్నారు.



18న సింగరేణి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

- **ఫ్యామిలీ డే వేడుకలకు ఏర్పాట్లు.. బతుకమ్మలకు బహుమతులు, లక్కీ డ్రా**



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : సింగరేణి రామగుండం ఏరియా--1 ఆధ్వర్యంలో ఈ నెల 18న ఆదివారం సద్దుల బతుకమ్మ సంబరాలు, ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహించనున్నారు. గోదావరి కళా ప్రాంగణం, జీఎం కాలనీ మైదానంలో ఆదివారం సాయంత్రం జరిగే ఈ వేడుకలకు యాజమాన్యం భారీ ఏర్పాట్లు చేస్తోంది.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అందంగా పేర్చిన బతుకమ్మలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నారు. అలాగే లక్కీ డ్రా ద్వారా కూడా బహుమతులు పంపిణీ చేయనున్నారు.సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని రామగుండం ఏరియా--1 అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి కోరారు. ల

మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించిన ఎన్టీపీసీ యాజమాన్యం

- **కార్మిక సంఘం సీఐటీయూ కృతజ్ఞతలు**

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఎన్టీపీసీ రామగుండం ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికులకు మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకున్న యాజమాన్యానికి సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ కృతజ్ఞతలు తెలిపింది.ఎన్టీపీసీ స్టేజ్-1, 2, 3 ప్లాంట్ల ఆపరేషన్స్ విభాగంలో చైతన్య భారతి ఎస్సీ ఎల్‌సీసీఎస్ లిమిటెడ్ ఏజెన్సీ కింద పనిచేస్తున్న కాంట్రాక్టు ఆపరేటర్లకు 2026 జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించడంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే, భవిష్యనిధి ఖాతాల్లో జమ కావాల్సిన మొత్తాలు సకాలంలో జమ కాకపోవడంపై యూనియన్ ఈ నెల 3న ఎన్టీపీసీ యాజమాన్యానికి వినతిపత్రం అందజేసింది.దీనిపై వెంటనే స్పందించిన ఎన్టీపీసీ ఆపరేషన్స్ విభాగం, మానవ వనరుల విభాగం అధికారులు తగిన చర్యలు తీసుకుని కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించేలా కృషి చేశారు. దీంతో ఆపరేషన్స్ విభాగం ఏజీఎం, మానవ వనరుల విభాగం అధికారులకు యూనియన్ అధ్యక్షుడు ఎండీ యాకూబ్, ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, నాయకులు దండ రాఘవరెడ్డి, కే. మల్లేష్, కే. రాజ్‌కుమార్, కే. పురుషోత్తం, టి. రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కార్మికులకు ఇలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రతి నెలా ఒకటో తేదీలోపు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యనిధి బకాయిలు సకాలంలో కార్మికుల ఖాతాల్లో జమ అయ్యేలా ప్రధాన యాజమాన్యం నిరంతరం పర్యవేక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు.

రామగుండం రైల్వే కాలనీలో బతుకమ్మ వేడుకలు



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రామగుండం రైల్వే కాలనీలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి పి. రవీందర్‌కు యూనియన్ నాయకులు, రైల్వే కార్మికులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంద మందికి పైగా మహిళలకు యూనియన్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు.అలాగే విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన రైల్వే గ్యాంగ్‌మెన్ జగబంద్ సాగర్ కుటుంబానికి యూనియన్ తరఫున రూ. 2 లక్షల ఆర్థిక సాయాన్ని పి. రవీందర్ చేతుల మీదుగా చెక్కు రూపంలో అందజేశారు. కార్మికుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు, కార్మికులు, మహిళలు, రైల్వే కాలనీ వాసులు పాల్గొన్నారు.



అర్జీ-1, 2 ఇంక్లైన్ మైన్‌లో దుర్గామాతను దర్శించుకున్న కందుల సంధ్యారాణి



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి అర్జీ-1, 2 ఇంక్లైన్ మైన్‌లో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సింగరేణి కార్మికులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల శ్రమ, అంకితభావం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి, దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని అన్నారు. కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యత, సేవాభావాన్ని పెంపొందిస్తాయని, అమ్మవారి ఆశీస్సులతో కార్మికులు, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ పింగళి అజమ్, బీఎంఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు పెంచాల వెంకటస్వామి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ పోతారం విజయ్, బీఎంఎస్ కోఆర్డినేటర్ ఆకుల కోటేష్, నాయకులు సారంగపాణి, హరిణ్ పటేల్, అచ్చే సాయి, జక్కన బాలు, ఎరుకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మిక గర్జన చరిత్రాత్మకం..

- **ప్రభుత్వ విధానాలపై కార్మికుల తిరుగుబాటు**
- **కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్**



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి ప్రాంతంలో ఇటీవల నిర్వహించిన కార్మిక గర్జన సభ చరిత్రాత్మక విజయం సాధించిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సభ విజయవంతం కావడానికి సహకరించిన కార్మిక సోదరులకు, వారి కుటుంబాలకు మరియు ఆ ప్రాంతం నుండి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలందరికీ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరిలోనూ రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న తీవ్రమైన వ్యతిరేకత, కోపం స్పష్టంగా కనబడిందని ఆయన విమర్శించారు. సింగరేణిలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, కేటీఆర్ వస్తున్నారన్న వార్తతో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేశారని కొప్పుల పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏ ప్రాంతంలో సభ పెట్టినా ప్రజల స్పందన ఇదే విధంగా ఉంటుందని హెచ్చరించారు. కోరుకంటి చందర్ మాట్లాడుతూ, సింగరేణి చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రీతిలో కార్మిక గర్జన సభ జరిగిందన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి కార్మిక హక్కులను కాపాడుతామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారని గుర్తుచేశారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనను ఎండగట్టేందుకు కార్మిక వర్గమంతా ఒక తాటిపైకి వచ్చిందని చందర్ తెలిపారు. ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన ఈ ప్రాంతం నుంచి కేటీఆర్ కార్మిక వర్గం పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని హెచ్చరించారని చెప్పారు. కార్మికులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా, అన్యాయం జరిగినా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

- **మాజీ ఎమ్మెల్యే : జాజాల సురేందర్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 15/అక్షరం న్యూస్:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైం దని, రైతులకు ఇచ్చిన హామీలు విస్మరించి, రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జాజాల సు రేందర్ పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలో విలే కరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, రైతులకు విద్యుత్తో పాటు యూరియా కష్టాలు తెచ్చిపెట్టిందని ఆగ్రహం వ్య క్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో పూర్తిగా విఫలమైందని, సింగరేణిలో బొగ్గు నిలువలు ఉన్న, దాని నిసద్వినియోగం చేసుకోవడం లేదని, పైగా విద్యుత్ కో తలు విధిస్తూ రైతులకు ఇబ్బందులకు గురి చేస్తుందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు తగినంత విద్యుత్ సరఫరాతో పాటు సమయానికి రైతు బంధు, అవసరానికి యూరియా అందించినట్టు గుర్తు చే శారు. రానున్న రోజుల్లో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున రై తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీ స్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జలంధర్ రెడ్డి, ఆదిమూలం సతీష్, శ్రవణ్ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, ముద్దాం సాయిలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎరుకల సాయిలు, బర్కతుల్లా ఖాన్, జనార్దన్ రెడ్డి, మాజీ సర్పం చ్ అబ్దుల్ అలీ, నాగం రాజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

మడక శివారులో ఘోర రోడ్డు ప్రమాదం.. రెండు లారీలు ఢీ!





- **మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొని డ్రైవర్‌కు తీవ్ర గాయాలు. ఆస్పత్రికి తరలింపు.**

పెద్దపల్లి ఓదెల అక్టోబర్ 15 అక్షరం న్యూస్

ఓదెల మండలం మడక గ్రామ శివారులో గురువారం రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పోత్కపల్లి గోదాము నుంచి మొక్కజొన్నలను సుల్తానాబాద్‌కు తరలిస్తున్న క్రమంలో మడక గ్రామ శివారులోని ఓ మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న మరో లారీని ఢీకొట్టింది. ఈ నేపథ్యంలో రెండు లారీలు లోటుతో ఉన్న లారీ రోడ్డు పక్క పొలంలో పడిపోవడంతో ఎంటీ లారీ కూడా వరి పొలంలోకి పడిపోయింది

ఈ ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మూలమలుపు వద్ద జరిగిన ఈ ప్రమాదంతో వాహనదారులు ఆందోళనకు గురయ్యారు. రహదారిపై మూలమలుపుల వద్ద వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.

గోదావరిఖనిలో 19న జరిగే దసరా ఉత్సవాలను నిర్వహించే

స్టేడియంను పరిశీలించిన నటుడు శివారెడ్డి, మేయర్ మహంకాళి స్వామి





జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈ నెల 19 న గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో దసరా ఉత్సవాలు నిర్వహించేందుకు సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ తదితర సంస్థల సౌజన్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , సినీ కళాకారుడు శివారెడ్డితో కలిసి దసరా ఉత్సవాల వేదిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ను సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం ఎల్ ఎ. ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు గతంలో కంటే మరింత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ఉత్సవాలను వీక్షించేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. స్థానిక కళాకారుడు , ప్రముఖ సినీ ఆర్టిస్ట్ శివారెడ్డి ఆధ్వర్యంలో సినీ , టీ వి ఆర్టిస్ట్ లతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు . వాటిని వీక్షించడానికి నిర్దీత సమయానికంటే ముందే ప్రజలు స్టేడియం కు చేరుకోవాలని అన్నారు.

సినీ కళాకారుడు శివారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం తన ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలకు మంచి స్పందన వచ్చిందని అన్నారు. ఈ దఫా మరింత అలరించే సాంస్కృతిక ప్రదర్శనలు , సినీ , జానపద కళాకారులతో పాటలు , నృత్యాలు , కళ్ళు మిరుమిట్లుగొలిపే ఫైర్ షో , రావణా సుర దహనం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు , స్థానిక కళాకారుల ప్రదర్శనలకు కూడా ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ లాంటి మహా నగరాల్లో నిర్వహించే మాదిరిగా ఈ ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో రామగుండంతో పాటు చుట్టుప్రక్క పల్లెలు , పట్టణాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలి రావాలని కోరారు.

ఈ సందర్భంగా ఎ సి పి ఎం . రమేష్ , సింగరేణి ఆర్ జి వన్ జి. ఎం . లలిత్ కుమార్ , సింగరేణి శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

- **రూ.2 కోట్లతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ప్రారం భించిన ఎమ్మెల్యే మదన్ మోహన్.**
- **ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన ఐదో వార్డు ప్రజలు.**



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/అక్టోబర్ 15/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని 5వ వార్డ్ (గండిమాసా నిపేట్)లో రూ.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించి న నూతన సీసీ రోడ్డును గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదో వార్డు ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ క్కి ఘన స్వాగతం పలికారు.మున్సిపల్ ఎన్ని కల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఐదో వార్డులో రూ.2 కోట్ల వ్యయంతో సీసీ రహదారిని ని ర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో స్థా నిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ నూతన సీసీ రోడ్డు అందుబాటులోకి రావడంతో గ్రామంలో రాకపోకలు సు లభతరం కానున్నాయి. ప్రజలకు మెరుగైన రహదారి సౌ కర్యాలు కల్పించడంతో పాటు, మౌలిక వసతుల అభి వృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అ మలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఈ సందర్భంగా ఆయనపేర్కొన్నారు.ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరు స్తూ,ఎల్లారెడ్డి నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎ మ్మెల్యే మదన్ మోహన్ క్కి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మున్సిపల్ చైర్మ న్ పద్మ శ్రీకాంత్, మునిసిపల్ కమిషనర్ జగ్జీవన్, స్థానిక కౌన్సిలర్ అట్కరి చంద్రయ్య, మునిసిపల్ కో ఆప్షన్ మ్మర్ బర్లు మొహమ్మద్ అబ్దుల్ వహీద్,పప్పు వెంకటేశం, కాం గ్రెస్ పార్టీ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ లు మొహ మ్మద్ అబ్దుల్ ముఖిద్, సాయిగౌడ్, మాజీ సర్పంచ్ వెంక టేశం,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొడిపాక సిద్దయ్య, పుట్లరాములు, కుమ్మరి ఈశ్వరయ్య, కుమ్మరి బాల్ శెట్టి, మాజీ ఉప సర్పంచ్ తలారి నారాయణ, కుచల కంటి శంకర్, కొడిపాక బుదయ్య తదితరులు స్థానిక ప్రజాప్రతి నిధులు, మునిసిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, మహిళలు పెద్దసంఖ్య లో పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- **జెడ్పీ సీఈవో శేషాద్రి.**



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/అక్టోబర్ 15/అక్షరం న్యూస్:-

ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహిస్తూ. కూలీల పనితీరును మరింత మెరుగుపర్చాలని జెడ్పీ సీఈవో శేషాద్రి సూచించారు. మండలంలోని వంగర, ముల్కనూర్, ఎర్రబెల్లి గ్రామపంచాయతీల పరిధిలో చేపడుతున్న వీబీజీ రామ్‌జీ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి నిర్వహణ తీరును సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.గ్రామాల్లో జరుగుతున్న పనులను పరిశీలించిన ఆయన పనుల అమలులో నాణ్యత సమర్థతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ. పనితీరును మెరుగుపర్చుకునేలా అధికారులు అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అలాగే కూలీలకు పనులకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల అమలు తీరును పరిశీలించిన జెడ్పీ సీఈవో పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని కూలీల భాగస్వామ్యంతో పనులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఏపీవో కుమారస్వామి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల సర్పంచులు శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

మేడిపల్లి సెంటర్ నుంచి పీకే రామయ్య కాలనీ వరకు సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మేడిపల్లి సెంటర్ నుండి పి కె రామయ్య కాలనీ వైపు టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వీధి దీపాలను రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తో కలిసి రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్. రాజ్ ఠాకూర్ గురువారం సాయంత్రం ప్రారంభించారు ., అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , కార్పొరేటర్లు గట్ల రమేష్ , ముస్తఫా , నెలకంటి రాము , వడ్లూరి రవి, నాయకులు ఆసిఫ్ పాషా , అభిషేక్ , భరత్ గౌడ్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ అక్టోబర్ 15/అక్షరంన్యూస్:

దేశం గర్వించే శాస్త్రవేత్తగా,విద్యావేత్తగా,రాష్ట్రపతిగా భా రతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం దేశానికి అందించి న సేవలు చిరస్మరణీయమని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన బహుజన నాయకులు కొనియాడారు. గురువా రం పట్టణ కేంద్రంలోని లైబ్రరీలోబహుజన నాయకుల ఆ ధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికిపూలమా ల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారత దేశ రక్షణ, అంతరిక్ష పరిశో ధన శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి చేసిన విశేష సే వలు చిరస్మరణీయమని, కలలు కనండి ఆ కలలు సాకా రం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయండని,యువ తలో స్ఫూర్తిని నింపిన మిస్సైల్ మన్ అని అన్నారు.ఒక మారుమూల గ్రామంలో జన్మించి దేశ ప్రతిభ పౌరుడి స్థా యికి ఆయన ఎదిగిన తీరు నేటికీ కోట్లాదిమంది యువ తకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు.ఈ కార్యక్రమం లో బిసి సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లాఅధ్యక్షుడుచిం తల శంకర్,జిల్లా బిసి విద్యార్థి విభాగం అధ్యక్షుడు లింగ మయ్య,ఎల్లారెడ్డి అసెంబ్లీ బహుజన నేత మర్ల సాయి బాబు,ఎల్లారెడ్డి గ్రంథాలయ అధికారి ఎంఏ జాకీర్, ఎస్ కే సలీమ్ ఉద్దీన్, ఎఫ్.కె కమరుద్దీన్,బంజారా సంఘం ఎ ల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సర్దార్ నాయక్, ఫుల్ సింగ్, లోకేష్ గౌడ్ తదితరులు గ్రంథాలయ పాఠకులుపా ల్గొన్నారు.

ఘనంగా అంజయ్యనగర్ సగర మహిళా సంఘం బతుకమ్మ

- **వందలాది మంది మహిళల ఆటపాట**



గచ్చిబౌలి, అక్టోబర్ 15: అంజయ్య నగర్ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. సగర మహిళలతో పాటు కాలనీలోని వందలాది మంది మహిళలు ఈ వేడుకలలో పాల్గొని బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. సగర మహిళా సంఘం అధ్యక్షురాలు చిలుక రాధ సగర ఆద్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షుడు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, రాష్ట్ర మహిళా సంఘం నాయకురాలు చంద్రకళ సగర, స్థానిక సంఘం అధ్యక్షుడు దిండి చెన్నయ్య సగర, సంఘం సలహాదారులు గౌని మాన్యంకొండ సగర, మోడల నరసింహ సగర, కొండ శ్రీనివాస్ సగర, మోడల ఆంజనేయులు సగర, తిరుపతి సగర, సీతారాం సగర, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మోడల రాజ్యలక్ష్మి, కోశాధికారి మోడల శిరీష సగర, సలహాదారులు మోడల అనిత సగర తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులారా.. ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోండి!

- **అర్హులైన గ్రాడ్యుయేట్లకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత నమోదు శిబిరం**
- **నవంబర్ 6 చివరి తేదీ.. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకుల పిలుపు**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 15 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి, నాయకులు కాసాని చంద్రమోహన్, డాక్టర్ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. అశ్వారావుపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమానికి పట్టభద్రుల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు.

పట్టభద్రులకు ఉచితంగా ఓటరు నమోదు

కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి నివాస ప్రాంగణంలో ఈ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన పట్టభద్రులకు దరఖాస్తు ప్రక్రియలో సహకారం అందిస్తూ ఉచితంగా ఓటరు నమోదుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.



అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

నవంబర్ 1, 2023 నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా కళాశాల నుంచి డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత పూర్తి చేసిన వారు నిబంధనల ప్రకారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని నాయకులు తెలిపారు. నవంబర్ 6 దరఖాస్తుకు చివరి తేదీగా పేర్కొంటూ, గడువులోగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ టౌన్ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ, నాయకులు గుడవర్తి వెంకటేశ్వరరావు, మొటూరి మోహన్, కృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

ప్రయాణ ప్రాంగణమా.. మురుగు కాసారమా?

- **హోటళ్ల వ్యర్థాలతో అశ్వారావుపేట బస్టాండ్‌లో అపరిశుభ్రత**
- **మురుగునీటి దుర్వాసనతో ప్రయాణికుల అవస్థలు.. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 15 / అక్షరం న్యూస్ :మండల కేంద్రమైన అశ్వారావుపేట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం పారిశుధ్య సమస్యతో అస్తవ్యస్తంగా మారింది. నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే బస్టాండ్‌లో మురుగునీరు ప్రవహిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బస్టాండ్ ఆవరణలోని హోటళ్ల నుంచి వెలువడుతున్న వ్యర్థపు నీరు ప్రాంగణంలోకి చేరుతుండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని ప్రయాణికులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నడిచే దారుల్లో మురుగునీరు.. ప్రయాణికులకు ఇక్కట్లు

బస్టాండ్ ప్లాట్‌ఫారమ్‌లు, ప్రయాణికులు నడిచే మార్గాల్లో మురుగునీరు నిలవడం, ప్రవహించడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ఈ పరిస్థితుల్లో నడవాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. మురుగునీటి నుంచి వెలువడుతున్న తీవ్ర దుర్వాసనతో బస్సుల కోసం వేచి ఉండటం కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పందుల సంచారం.. ఆరోగ్యంపై ఆందోళన

బస్టాండ్ ప్రాంగణంలో నెలకొన్న అపరిశుభ్రతతో పాటు పందుల సంచారం ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తోంది. మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఫిర్యాదులు చేసినా పట్టించుకోరా?

బస్టాండ్‌లో నెలకొన్న పారిశుధ్య సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు, స్థానిక వ్యాపారులు ఆరోపిస్తున్నారు. సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నా పరిష్కారం చూపకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. హోటళ్ల నుంచి వెలువడే వ్యర్థపు నీరు బస్టాండ్ ప్రాంగణంలోకి చేరకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించాలి

అశ్వారావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో మురుగునీటిని వెంటనే తొలగించి, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రయాణికులకు కనీస పారిశుధ్య సౌకర్యాలు కల్పించి, బస్టాండ్‌ను పరిశుభ్రమైన ప్రయాణ ప్రాంగణంగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేస్తున్నారు.

జూనియర్ అసిస్టెంట్ మోహన్ యాదవ్‌కు ఘనంగా వీడ్కోలు



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 15/అక్షరం న్యూస్: అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన కె. మోహన్ యాదవ్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి, బి.సదయ్య అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా దేవస్థానంలో ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ, విధుల నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం, బాధ్యతాయుతమైన పనితీరును కొనియాడారు. ఆలయ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరితో సత్సంబంధాలు కొనసాగించిన ఆయన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.క. మోహన్ యాదవ్ బదిలీపై మెట్టుగుట్టలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్తున్న నేపథ్యంలో పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన బాధ్యతల్లోనూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ దార సురేష్, ఉపసర్పంచ్ రంజిత్, మాజీ చైర్మన్ ఇంగ్లే రామారావు, దేవస్థాన సిబ్బంది, మాజీ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏడు సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణకు ప్రత్యేక చర్యలు...

- **జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య**



ఖమ్మం/ స్టాఫ్ అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

వానాకాలం 2026-27 ధాన్యం కొనుగోలు సీజన్ అక్టోబర్ 2026 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏడు గుర్తింపు పొందిన సన్న ధాన్యం రకాలను ప్రోత్సహిస్తూ, ఆయా రకాలను సాగు చేసిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ధనసరి పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ సక్రమంగా అందేలా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గుర్తింపు పొందిన సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కొనుగోలు సమయంలో ధాన్యం రకాన్ని సక్రమంగా గుర్తించి, అర్హులైన రైతులకు మాత్రమే బోనస్ ప్రయోజనం అందేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈ మేరకు జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం రకాలను గుర్తించడంలో నైపుణ్యం కలిగిన కనీసం ఒక సిబ్బందిని నియమించేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ ఆదేశించిందని, నియమితులయ్యే సిబ్బందికి వ్యవసాయంలో బి.ఎస్సీ లేదా డిప్లొమా విద్యార్హతతో ఉండేలా చూడనున్నామన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఈ విధుల్లో పాల్గొనే అర్హత కలిగిన సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పారితోషికం అందింస్తామన్నారు. అర్హత కలిగిన వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత మండల వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి లను సంప్రదించవచ్చన్నారు. నియమిత సిబ్బంది ధాన్యం కొనుగోలు సంస్థలకు సహకరిస్తూ, ప్రభుత్వం గుర్తించిన సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణ ప్రక్రియలో భాగస్వాములవుతారని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రీ-సర్వేతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- భూ రీసర్వే సమయంలో రైతులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలి..
- వైరా మండలం మేడిబండ రెవెన్యూ గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



ఖమ్మం/ వైరా అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

ప్రభుత్వం చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.గురువారం వైరా మండలం మేడిబండ రెవెన్యూ గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ప్రక్రియ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారుని సమక్షంలో నిర్వహించి, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని నమ్మకంతో భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని రైతులను కోరారు.సర్వే ప్రక్రియలో సంబంధిత భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ, రికార్డుల ప్రకారం సర్వే పనులు చేపట్టాలని తెలిపారు.సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, వివరాలను గ్రామ పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలలో నోటీస్ బోర్డులో ఉంచాలని, అభ్యంతరాలకు గడువు ఇచ్చి, అభ్యంతరాలు స్వీకరించి, పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో వైరా తహసీల్దారు సురేష్, సంబంధిత అధికారులు, రైతులు, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

అన్నారుగూడెంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో పలు కుటుంబాలను గురువారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన బలగాని మియా చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు వీరనారాయణ, కేశవులు, దిలీప్ లను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అభయం ఇచ్చారు. అనంతరం తాళ్లూరి ఈశ్వరమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులు తాళ్లూరి బుల్లిరాములును పరామర్శించి పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, నాయకులు మదార్, ఇస్నపల్లి పిచ్చయ్య, కుటుంబ సభ్యులు ఉన్నారు.

నారాయణపురం గ్రామంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో గొడుగునూరి బాల రెడ్డి- ఝాన్సీ దంపతుల కుమార్తె మేరీ మగ్దలేనా మ్యాగీ మరియు కమల్ చంద్ వివాహ వేడుకలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, మండల పార్టీ కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జీవిఆర్, తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, దేవేందర్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

సాగర్ నీళ్లు అందకా ఎండుతున్న పంట పొలాలు!

- బస్వాపురం మేజర్ పరిధిలో రైతుల ఆందోళన..
- అధికారులు స్పందించి పంటలను కాపాడాలని రైతుల వేడుకోలు

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

సాగర్ కాలువల ద్వారా సాగునీరు అందుతున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని కలకొడిమ, కుర్ణవల్లి, బస్వాపురం గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్వాపురం మేజర్ పరిధిలోని ఆయకట్టు భూములకు సాగునీరు సక్రమంగా అందకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాగునీరు ఉన్నా.. పంటలకు అందని నీరు!

సాగర్ జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ, బస్వాపురం మేజర్ పరిధిలోని పంట పొలాలకు అవసరమైన నీరు సక్రమంగా అందకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. ఇప్పటికే పంటల సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులు, పంటలు చేతికొచ్చే సమయంలో ఎండిపోతుండటంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు కాలువల ద్వారా



నీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించాలి..కలకొడిమ, కుర్ణవల్లి, బస్వాపురం గ్రామాల పరిధిలో ఎండిపోతున్న పంట పొలాలను సంబంధిత సాగునీటి శాఖ అధికారులు వెంటనే పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. బస్వాపురం మేజర్ పరిధిలో సాగునీటి సరఫరాలో ఉన్న సమస్యలను గుర్తించి, చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయిన తర్వాత స్పందించడం కంటే, ఇప్పుడే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలను కాపాడాలని కోరుతున్నారు. సాగునీటి సరఫరాలో అంతరాయాలను తొలగించి, మూడు గ్రామాల రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

తల్లాడలో జూనియర్ కళాశాల, న్యాయస్థానం ఏర్పాటు చేయాలి..

- మలిదశ ఉద్యమకారుడు డీఆర్ కే రాజు..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 15(అక్షరం న్యూస్)

తల్లాడ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, న్యాయస్థానంకోర్టు ఏర్పాటు చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, భట్రాజు సంఘము రాష్ట్ర కార్యదర్శి డి. రామ కోటం రాజు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 6 కోర్టులు మంజూరు చేసింది అని ఒకటి నెలకొండపల్లి లో ఏర్పాటు చేస్తున్నారని, ప్రయత్నం చేస్తే తల్లాడలో ఏర్పాటుజరుగుతుంది అని ఆయన అన్నారు.ఒకప్పుడు పక్కన వున్న ఏన్కూర్, కల్లూరు, వైరా మండలాలు చాలా వెనకపడి ఉండేవి అని, ప్రస్తుతం అవి చాలా అభివృద్ధి చెందియీ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తల్లాడ మండల కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదని, గత 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తల్లాడ అభివృద్ధికి చేసింది ఏమి లేదని ఆయన అన్నారు. అంతకు ముందు తల్లాడ మండలం మధిర నియోజకవర్గంలో ఉండేది అని అప్పుడు కూడా ఈ మండల అభివృద్ధి జరగలేదని రాజు అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ వున్నారని, ఈ సమయంలో జూనియర్ కళాశాల, కోర్టు ఏర్పాటుకు కృషి చేసి మండల అభివృద్ధికి తోడ్పాడాలి అని రాజు కోరారు. ఈ ఏర్పాటు లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి. శ్రీనివాస రెడ్డి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు: పోలీస్ కమిషనర్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండే పోలీస్ సిబ్బంది కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో పోలీస్ సిబ్బందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు పోలీస్ హెడ్ క్వాటర్స్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. కంటి చూపు సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన వైద్య చికిత్స పొందడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో పోలీస్ సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారని, కంటి చూపు సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు తదుపరి చికిత్స పొందాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం కోసం శాఖ తరఫున అవసరమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ పాశం మహేష్, అడిషనల్ డీసీపీలు రామానుజం, కుమారస్వామి, ఏఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, డాక్టర్ పాశం మహేష్, ఆర్ఐలు కామరాజు, సురేష్, శ్రీశైలం, సాంబశివరావు పాల్గొన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష ఉచితంగా చేయడం చాలా గొప్ప విషయం..

- నిర్వాహకులను అభినందించిన మల్లి బాబు యాదవ్ ..



ఖమ్మం/ వైరా అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష చేపట్టడం చాలా గొప్ప విషయమని, క్యాన్సర్‌విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చివరి దశ వచ్చేవరకు కూడా క్యాన్సర్ యొక్క లక్షణాలు బయటపడే అవకాశం లేదని, దాని ప్రాథమిక స్థాయిలో గుర్తించి చికిత్స తీసుకుంటే క్యాన్సర్ ని రూపుమాపవచ్చు అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు గురువారం నాడు కామేపల్లి మండలం పండితాపురం, గ్రామం, జడ్పీఎస్ఎస్ స్కూల్ ఆవరణంలో బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరంలో నిర్వాహకులు గూడూరు సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఈ రోజులలో పేద, మధ్యతరగతి ప్రజలు హాస్పిటల్స్ కి వెళ్లాలంటేనే భయపడే దుస్థితి వచ్చిందని, హాస్పిటల్ కి వెళ్ళేది ఒక రకమైన జబ్బు కోసం పోతే అవసరం లేకున్నా అనేక టెస్టులు రాస్తూ కొంతమంది డాక్టర్లు చేస్తున్న నిర్వాకానికి భయపడి అసలైన వాటికి కూడా టెస్టులు చేయించుకోలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని, ఈ విషయంలో ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని, గతంలో గుండె జబ్బులు క్యాన్సర్లు, ఎప్పుడో ఎక్కడో ఎవరికో ఒకరికి వచ్చేది. కానీ ఈ రోజులలో అకస్మాత్తుగా అలాంటి జబ్బులు వచ్చి ప్రాణాలు పోతున్నాయి. క్యాన్సర్ లాంటి మహమ్మారి శరీరంలోకి వచ్చిందే తెలియని పరిస్థితి. చివరి దశకు వచ్చేంతవరకు తెలియని పరిస్థితి. అలాంటి జబ్బుని ప్రాథమిక స్థాయిలో గుర్తించడానికి ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరమని పిలుపునిచ్చారు. ఇలాంటి క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేయడం చాలా గొప్ప విషయమని నిర్వాహకులుని అభినందించారు. శిబిరంలో క్యాన్సర్ టెస్టులు నిర్వహించి అప్పటికప్పుడే ఫలితాలు చెప్పడం వలన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ, మాజీ సర్పంచ్ మూడు కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపిటిసి బోడేపూడి అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, పాటి వెంకటయ్య ఎలమద్ది అప్పారావు, పాటిబండ్ల ప్రసాద్, మరియు హైస్కూలు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కురాకుల ను పరామర్శించిన బహుజనకులాల సమన్వయ నాయకులు



ఖమ్మం టౌన్ అక్టోబర్ 15(అక్షరం న్యూస్)

అనారోగ్యానికి గురై తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ డిసిసిబి ఛైర్మన్ కురాకుల నాగభూషణం ను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాలకృష్ణ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులుబొమ్మా రాజేశ్వర రావు, గౌడ సంఘం నాయకులు కత్తి నెహ్రూ లు పరామర్శించారు.ఈ సందర్భం గా కృష్ణ మాట్లాడుతూ నాగభూషణం త్వరితగతిన కోలుకోవాలని,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.నాగ భూషణం కు ధైర్యం చెప్పారు.

మధిరలో ఘనంగా విజిలెన్స్ అవగాహన కార్యక్రమం..

- ముఖ్యఅతిథిగా హెచ్ పీ డిప్యూటీ జనరల్ మేనేజర్..
- అవినీతి రహిత సమాజ నిర్మాణానికి
- ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: అధికారులు



ఖమ్మం/మధిర అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

సమాజంలో, సంస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంతో పాటు అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో విజిలెన్స్ అవగాహన కార్యక్రమాన్ని మధిరలోని శ్రీ సాయి వెంకటేశ్వర హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ జనరల్ మేనేజర్ (విజిలెన్స్) మరే సునీల్ కుమార్, విజయవాడ డిప్యూటీ మేనేజర్ కే. శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్ రాహుల్, ఖమ్మం సేల్స్ ఆఫీసర్ జక్కం పవన్ నరేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన గ్యాస్ పంపిణీదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సంస్థల అభివృద్ధికి, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు విజిలెన్స్ అవగాహన ఎంతో కీలకమని పేర్కొన్నారు. అవినీతి, లంచగొండితనానికి దూరంగా ఉంటూ నిజాయితీతో విధులు నిర్వహించాలని సూచించారు. అవినీతి రహిత వాతావరణం ఏర్పడటానికి ఉద్యోగులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నవారితో నిజాయితీ, నిష్పాక్షికత, నైతిక విలువలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. సంస్థాగత నిబంధనలు, పారదర్శక సేవల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సేల్స్ విభాగం సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు అంతరాయం..

ఖమ్మం/ వైరా అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

వైరా పట్టణంలో శుక్రవారం ఓల్డ్ ఎక్సైజ్

ఆఫీస్ దగ్గర గల 100 కెవిఎ నుండి 16 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ పెట్టడం జరుగుతుంది ఉదయం 9:00 గంటల నుండి 10:00 కరెంటు ఉండని ఏరియాలు,హనుమాన్ బజార్,ఆర్.సి.యం చర్చి రోడ్డు సి ఎస్ ఐ చర్చ్ రోడ్ ఏరియాలలో కరెంటు ఉండదు కాబట్టి విద్యుత్ వినియోగదారులు అంతరాయని గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోరుతున్నారు.

అదేవిధంగా:-

వైరా రింగు రోడ్ లో గల 100 కెవిఏ నుండి

160 కేవిఏ ట్రాన్స్ఫార్మర్ పెట్టడం జరుగుతుంది ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు కరెంటు ఉండదు

కరెంటు ఉండని ఏరియాలు

పాత కూరగాయల మార్కెట్,మున్సిపాలిటీ

రోడ్, కొత్త కూరగాయల మార్కెట్ ఎమ్మెల్యే ్యాంప్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ మరియు తల్లాడ రోడ్డు విద్యుత్ వినియోగదారులు అంతరాయని గమనించివిద్యుత్ శాఖ వారికి సహకరించగలరని ఏఈ కోరారు.

దుర్గమ్మ పీటలపై కొలువుదీరగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..

- పాల్గొన్న ఉప సర్పంచ్ దంపతులు,
- గ్రామ పెద్దలు, మహిళలు, భవానీ భక్తులు



ఖమ్మం/ వైరా అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, హర్యాతండా గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ అమ్మవారి పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గమ్మ అమ్మవారు పీటలపై కొలువుదీరగా, గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందిఈ పూజా కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బానోతు శ్రీను, జ్యోతి దంపతులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అలాగే గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భవానీ మాల ధరించిన స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తితో అమ్మవారిని పూజించారు.ఈ కార్యక్రమంలో బానోతు రమేష్--శిరీష, బానోతు సురేష్--దీపిక, బావా ింగ్--సంధ్య, అజ్మీర శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ మాలోతు రాందాస్, దేవాలయ కమిటీ చైర్మన్‌తో పాటు పలువురు గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు.



వైరాలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం..

- కంటి వైద్య పరీక్షలు, దంత వైద్య పరీక్షలు..
- ఈ నెల 17న వైరా కమ్మవారి కళ్యాణ మండపంలో.. మహిళలు, పురుషులకు వైద్య పరీక్షలు
- ప్రజల సద్వినియోగం చేసుకోవాలి
- కట్టా కృష్ణార్జునరావు



ఖమ్మం/ వైరా అక్టోబర్ 15(అక్షరం న్యూస్)

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి, బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైరాలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించనున్నారు అని కమ్మ జన సేవా సమితి అధ్యక్షులు కట్టా కృష్ణార్జునరావు తెలిపారు. గురువారం కమ్మవారి కళ్యాణ మండపం నందు కమ్మ జన సేవా సమితి నిర్వాహకులతో కలిసి కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూ. కమ్మజన సేవా సమితి--వైరా, కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్--హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ నెల 17వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైరాలోని కమ్మవారి కళ్యాణ మండపంలో శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు,. ఈ శిబిరంలో మహిళలు, పురుషులకు క్యాన్సర్ నిర్ధారణకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు, అదేవిధంగ.క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా చికిత్స మరింత సమర్థవంతంగా అందించే అవకాశం ఉంటుందని . శరీరంలో అసాధారణ మార్పులు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదించాలని తెలిపారు .క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడంతో పాటు, వ్యాధి నిర్ధారణ పరీక్షలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు, అదేవిధంగా కంటి వైద్య పరీక్షలు దంత వైద్య పరీక్షలు కూడా చేయడం జరుగుతుందని. వైరా పరిసర ప్రాంతాల ప్రజలు, ముఖ్యంగా వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం సంప్రదించవలసిన నంబర్లు: 9492093279, 9666882614. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పు రాంబాబు ,మెదరమెట్ల శ్రీనివాసరావు ,చావా శ్రీనివాసరావు ,సూర్యదేవర శ్రీధర్, వాసిరెడ్డి రమేష్ ,ఏనుగు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన..కౌన్సిలర్ వుండ్రు వరలక్ష్మి శ్యాంబాబు



ఖమ్మం/ వైరా అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

20 వ వార్డ్ శాంతినగర్ లో ఈ రోజు వివాహం జరుపుకుంటున్న నూతన వధూవరులు పఠాన్ షబానా మహమ్మద్ జహీర్ లను కలిసి ఆశీర్వదించిన కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు . ఈ కార్యక్రమంలో వంకడోత్‌బిక్యా, పండు,దుర్గా, వెంకటేశ్వర్లు, ముస్తఫా, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రాజశేఖర్ నగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

- కుటుంబ సమేతంగా పాల్గొని కోలాటం
- ఆడిన మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్--కల్పన దంపతులు



ఖమ్మం/ వైరా అక్టోబర్ 15(అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ 9వ వార్డు రాజశేఖర్ నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ వేడుకల్లో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కల్పన దంపతులు కూతురు వేదితసేన, కొడుకు సంజీవ్ పార్థు తో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని, మహిళలతో కలిసి కోలాటం నృత్యాలు చేస్తూ సందడి చేశారు.అనంతరం బతుకమ్మ కమిటీ నిర్వాహకులకు, చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కట్ల సంతోష్--కల్పన దంపతులు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రతి ఆడపడుచు ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకునే ఈ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతిరూపమని తెలిపారు. ఇలాంటి సంప్రదాయ పండుగలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో చెరుకూరు కిరణ్, పైడిపల్లి శ్రీనివాసరావు, విలాస్, సాగరం నరేష్, పసుపులేటి సురేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

- సాయిబాబా మందిరంలో అన్నదానం ..
- లలిత మహా త్రిపుర సుందరి
- అలంకారంలో అమ్మవారు ..



ఖమ్మం/వైరా టౌన్ అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

శ్రీ కోదండ రామాలయంసాయి బాబా మందిరం మహాలక్ష్మి అమ్మ వారి దేవాలయం లో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి అత్యంత నేత్రపర్వంగా జరుగుతున్నాయి వేడుకల్లో భాగంగా గురువారం ఆశ్వీయుజ శుద్ధ పంచమి నాడు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చి తరింపజేశారు ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం నిత్యానికం నిర్వర్తించి అమ్మవారిని దళిత మహా త్రిపుర సుందరిగా అలంకరించడానికి అంగీక ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని రాజరాజేశ్వరి అలం కరించి పూజారాధన జరిపారు ఈరోజు అమ్మవారికి స్కందమాత క్రమం మరియు బోదయాన మహర్షి ప్రోక్త నవరాత్ర కల్పాన్ని అనుసరించి చందముండఃక్రమంలోనూ పోయారాధన జరిపారు ఉదయం పల్లకి సేవ పల్లకి సేవలు అమ్మవారిని దర్శించిన భక్తులకు సమస్త భోగాలు కలుగుతాయి అని శేషు వాహనంపై సేవింపబడిన అమ్మవారు యోగసిద్ధి కలుగుతుందని అర్చకులు శ్రీ రంగుబట్ల ప్రసాద్ శర్మ తెలిపారు మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లోనూ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా మండపాలు అమ్మవారిని వివిధ అలంకరణలతో ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహిస్తున్నారు పలువురు దంపతులు పీఠలపై కూర్చొని పూజలు పాల్గొనగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు దీంతో వైరా మండలంలోని పలు గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది

సాయిబాబా మందిరం లో అన్నదానం

వైరా సాయి నగర్ లో ఉన్న సాయిబాబా మందిర ప్రాంగణంలో గురువారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారిని లలిత దేవి అలంకరణలు ముస్తాబు చేసి భక్తులకొరకు దర్శనం ఇచ్చారు.అమ్మవారు దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ మహా అన్నదాన స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో 2000 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా మూడు కౌంటర్లను ఏర్పాటు చేశారు మహిళలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి మందిర నిర్వాహకులు తగిన ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు భవాని దీక్ష భక్తులుపాల్గొన్నారు

యాసంగి వరి మొక్కజొన్న సాగు వద్దు ..

- వ్యవసాయ అధికారి మయాన్ మంజు ఖాన్



ఖమ్మం/వైరా టౌన్ అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

వైరా మండలం తాటిపూడి పంచాయతీ పరిధిలోని జింకలగుడిసె గ్రామంలో యాసంగి సీజన్ సాగు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజు ఖాన్ మాట్లాడుతూ యాసంగి వరి మొక్కజొన్న సాగు వద్దని తెలిపారు మొక్కజొన్న రైతులుతొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని తెలియజేశారు.

వరి పంటకు మొక్కజొన్న పంటకు సాగు అవసరమయ్యే నీటి తడులు ఇవ్వటం సాధ్యపడదని తెలిపారు. వరీ మొక్కజొన్నకు బదులు అపరార సాగు చేయాలని సూచించారు ఆలోచించి పంట సాగు చేయాలని ముందస్తు వ్యవసాయక శాఖ ద్వారా అందించే సూచనలు రైతులు గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాయాన్ మంజు ఖాన్ వ్యవసాయ విస్తరణ అధికారి వి కీర్తి జింకల గూడెం తాటిపూడి ఉపసర్పంచి షేక్ ఇస్మాయిల్ మహమ్మద్ మీరా ఉమర్ షకీర్ మహమ్మద్ నాగుల మీర భాష తదితరు రైతులు పాల్గొన్నారు.

వైరా 6వ వార్డు లో కోలాహలం గా బతుకమ్మ సంబరాలు



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

,బతుకమ్మల కు,విచ్చేసిన మహిళలకు లక్కీడ్రా ద్వారా విజేతలకు బహుమతులను వైరా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ కాపా మురళీ కృష్ణ అందజేశారు. ఈ రోజు బతుకమ్మ సంబరాల కు ఖమ్మం శ్రీరక్షా హాస్పిటల్ అధినేత రెడ్క్రాస్ అధ్యక్షులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవి) ,ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కమ్మశీపాటి నారాయణ రావు ,విశ్రాంత డిఎంహెచ్ఓ కొండల రావు ముఖ్య అతిథులు గా విచ్చేసి బతుకమ్మ ఆడి మహిళామణులకు బహుమతులు అందజేశారు.

పులి నేపథ్యంలో సాగే కథతో?



మెగా హీరో సాయిదుర్గతేజ్ ప్రస్తుతం 'సంబరాల ఏటి గట్టు' సినిమా చేస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్నది. ఈ సినిమా తర్వాత 'సేవ్ ది టైగర్స్'ఫేం తేజ కాకుమాను దర్శకత్వంలో సాయిదుర్గతేజ్ ఓ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఏకే ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఇటీవలే క్లాప్ కొట్టారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలు కానున్నది. 'కాంతార'ఫేం సప్తమి గౌడ ఈ సినిమాలో కథానాయికగా ఖరారైంది.ఇదిలావుంటే.. ఈ సినిమా కథాంశం విషయంలో ఓ ఆసక్తికరమైన విషయం వెలుగు చూసిం ది. అటవీ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో పులి పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందట. అందుకే.. పులికి సంబంధించిన సన్నివేశాలను ప్రీ విజు వలైజేషన్ చేశారట. భారీ స్థాయిలో సీజీ వర్క్ అవసరమైన సినిమా ఇదని సమాచారం. ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసిన తర్వాతే సెట్స్ పైకి వెళ్లాలని దర్శకుడు తేజ కాకుమాను ఫిక్స్ అయ్యారట. ఈ నెలాఖరునే తొలి షెడ్యూల్ మొదలవుతుందని తెలిసింది. తమన్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.

పెళ్లికి ఇంకా టైముంది!

గత కొన్నేళ్లుగా సినిమాల ఎంపికలో సెలెక్టివ్గా ఉంటున్నది మలయాళీ సోయగం అనుపమ పరమేశ్వరన్. మహిళా ప్రధాన చిత్రాలతో పాటు ప్రధానస్రవంతి చిత్రాల్లో కథానాయికగా రాణిస్తూ సత్తా చాటుతున్నది. తాజాగా ఈ భామ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'క్రేజీ కల్యాణం'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నది. తరుణ్భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి, వీకే నరేష్ ప్రధాన పాత్రల్లో భద్రప్ప గాజుల దర్శకత్వంలో బూసం జగన్మోహన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా గురువారం అనుపమ పరమేశ్వరన్ విలేకరులతో సినిమా సంగతుల్ని పంచుకుంది. ఈ సినిమాలో తాను స్వతంత్ర్య భావాలు కలిగిన కీర్తి అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని, తన నిజ జీవితానికి దగ్గరగా ఉండే పాత్ర ఇదని పేర్కొన్నది. ఆమె మాట్లాడుతూ 'తెలంగాణ పెళ్లి నేపథ్యంలో ఆద్యంతం వినోదప్రధానంగా సాగే చిత్రమిది. మా కేరళ వివాహ వేడుకల్లో పూర్తిగా శాకాహారమే వడ్డిస్తారు. కానీ తెలంగాణ పెళ్లిలో నాన్వెజ్ పెడతారని ఈ సినిమా ద్వారానే తెలుసుకున్నా.ఈ కథలో పాత్రలన్నీ స్ట్రగుల్ పడుతుంటాయి. కానీ వాళ్ల కష్టాల నుంచే మంచి కామెడీ పుడుతుంది' అని చెప్పింది. పెళ్లెప్పుడు చేసుకుంటారనే ప్రశ్నకు జవాబిస్తూ 'నా పెళ్లి విషయంలో మా పెరెంట్స్ నుంచి ఎలాంటి ఒత్తిడిలేదు. ఇష్టమైనప్పుడు చేసుకో అంటున్నారు. నా పెళ్లికి ఇంకా టైముంది అనుకుంటున్నా' అని చెప్పింది. 'క్రేజీ కల్యాణం'లోని కీర్తి పాత్ర ప్రేక్షకులకు గుర్తుండిపోతుందని, ప్రస్తుతం తమిళ, మలయాళ భాషల్లో వరుస సినిమాలు చేస్తున్నానని, అవన్నీ వేటికవే విభిన్నమైన పాత్రలని అనుపమ పరమేశ్వరన్ చెప్పింది.

మూవీ లవర్స్కు గుడ్ న్యూస్.. వైజాగ్లో చిరంజీవి నయా ప్లాన్..!

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్లో పెట్టాడని తెలిసిందే. విశ్వంభర, కాకా సినిమాతోపాటు శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్లో ఓ సినిమా చేస్తున్నాడు. కాగా చిరుకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్లో రౌండప్ చేస్తోంది. త్వరలోనే చిరంజీవి ఫిల్మ్ ఎగ్జిబిషన్ బిజినెస్లోకి ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఏసియన్ సినిమాస్తో కలిసి హైదరాబాద్కు ఔశీతీశ్రీ౯ం ౫ుతీస్త్రవర్ ౫ుతీవవఅ (ప్రపంచ అతిపెద్ద థియేటర్)ను తీసుకురాబోతున్నాడు. అంతేకాదు ఏపీలోని విశాఖపట్నం కొత్త మల్టీ స్క్రీన్ థియేటర్ను నిర్మించాలనే ప్లాన్ కూడా చేస్తున్నాడట. గరివిడి లక్ష్మి మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఏపీ మంత్రి గంటా శ్రీనివాస్ రావు ఈ వార్తను షేర్ చేశారు. చిరంజీవితో గంటా శ్రీనివాస్ రావుకు మంచి అనుబంధం ఉందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవలే గంటా శ్రీనివాస రావు చిరంజీవిని కలవగా.. వైజాగ్లో న్యూ మల్టీప్లెక్స్ థియేటర్ విషయం తెరపైకి వచ్చింది. చిరంజీవికి కెరీర్ తొలినాళ్ల నుంచి వైజాగ్తో చాలా అటాచ్మెంట్ ఉందని తెలిసిందే. ఈ నేపథ్యంలో వైజాగ్లో మల్టీప్లెక్స్ నిర్మించేందుకు ప్లాన్ చేయడం అక్కడి అభిమానులకు శుభవార్తే అని చెప్పాలి.

ధర్మసాగర్‌లో దసరా పండుగకు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు

- గత ఏడాది అంగరంగ వైభవంగా రావణాసుర వధ కార్యక్రమం
- యువత ముందడుగు.. గ్రామస్తుల సహకారంతో విజయవంతం
- అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా రావణాసుర వధ కార్యక్రమానికి సన్నాహాలు

హనుమకొండ , ధర్మసాగర్, అక్టోబర్ 15,అక్షరం న్యూస్:

ధర్మసాగర్ మండల కేంద్రంలో దసరా పండుగను ఘనంగా నిర్వహించేందుకు యువత ప్రత్యేక ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. గత ఏడాది యువత సంకల్పం, గ్రామస్తుల సహకారంతో రావణాసుర వధ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి విజయవంతం చేశారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా దసరా సందర్భంగా రావణాసుర వధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

చారిత్రక ప్రాధాన్యం ఉన్న ధర్మసాగర్

ధర్మసాగర్ మండల కేంద్రం వరంగల్ నగరానికి సమీపంలో ఉన్న చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతం. నియోజకవర్గంలోనే అతిపెద్ద రిజర్వాయర్లలో ఒకటిగా గుర్తింపు పొందిన ధర్మసాగర్ జలాశయం ప్రకృతి అందాలకు నెలవుగా నిలుస్తోంది. ఈ జలాశయం నుంచి ప్రతిరోజూ వరంగల్ నగరానికి తాగునీరు సరఫరా అవుతోంది.ధర్మసాగర్ గ్రామంలో ప్రతి ఏడాది సద్దుల బతుకమ్మ పండుగను ఎంతో సంబరంగా, అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. అయితే గ్రామానికి ఉన్న ప్రత్యేకతకు తగినట్లుగా దసరా పండుగను కూడా పెద్ద ఎత్తున నిర్వహించలేకపోతున్నామనే అసంతృప్తి గ్రామస్తుల్లో ఉండేది. దసరా వేడుకలను కూడా ఘనంగా నిర్వహించాలనే ఆకాంక్ష గ్రామస్తుల్లో బలంగా ఉండేది.

దసరా వేడుకల విషయంలో గ్రామస్తుల ఆకాంక్ష

ధర్మసాగర్‌కు చారిత్రక ప్రాధాన్యంతో పాటు ప్రకృతి సౌందర్యం కూడా ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. వరంగల్ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నప్పటికీ, దసరా పండుగను మాత్రం గ్రామానికి తగ్గట్టుగా పెద్ద ఎత్తున నిర్వహించడం లేదనే అభిప్రాయం గ్రామస్తుల్లో ఉండేది. ఈ నేపథ్యంలో దసరా



పండుగ సందర్భంగా రావణాసుర వధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలనే ఆలోచన యువతలో కలిగింది.

2025 సంవత్సరం ఒక మలుపు

2025 సంవత్సరం ధర్మసాగర్‌లో దసరా వేడుకల నిర్వహణకు ఒక మలుపుగా నిలిచింది. గ్రామంలో దసరా పండుగ అనంతరం రావణాసుర వధ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలనే సంకల్పంతో యువత ముందుకు వచ్చింది. కులమతాలకు అతీతంగా గ్రామస్తులందరి సహకారాన్ని తీసుకుంటూ కార్యక్రమ నిర్వహణకు శ్రీకారం చుట్టింది.

యువత సమష్టి కృషి, గ్రామస్తుల సహకారంతో గత ఏడాది రావణాసుర వధ కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో, ప్రశాంత వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించి విజయవంతం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం గ్రామస్తుల్లో ఆనందాన్ని నింపింది.

గ్రామస్తుల సహకారంతో విజయవంతం

గత ఏడాది రావణాసుర వధ కార్యక్రమం విజయవంతం కావడంలో గ్రామస్తుల సహకారం కీలకంగా నిలిచింది. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించారు. యువత చేపట్టిన కార్యక్రమానికి గ్రామస్తులందరూ అండగా నిలవడంతో వేడుకలు ఘనంగా జరిగాయి.గ్రామంలో ఐక్యతను చాటుతూ, అందరూ కలిసికట్టుగా ఒక కార్యక్రమాన్ని విజయవంతం చేయడం గ్రామస్తుల్లో సంతోషాన్ని నింపింది. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా రావణాసుర వధ కార్యక్రమాన్ని అంతే వైభవంగా నిర్వహించేందుకు యువత, గ్రామస్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి అండదండలు

రావణాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పలు అడ్డంకులు ఎదురైనప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అండదండలు, సహకారంతో గ్రామ యువత ధైర్యంగా ముందడుగు వేసింది. గత ఏడాది కార్యక్రమం విజయవంతం కావడంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారం కీలకంగా నిలిచిందని గ్రామస్తులు భావిస్తున్నారు.ఈ ఏడాది కూడా ఆయన సహకారం అందిస్తారనే ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈసారి కూడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు యువత సన్నద్ధమవుతోంది.

పోలీసుల సహకారం ఎంతో కీలకం

గత ఏడాది ధర్మసాగర్‌లో భారీ ఎత్తున నిర్వహించిన రావణాసుర వధ కార్యక్రమం విజయవంతం కావడంలో స్థానిక పోలీసుల సహకారం కూడా ఎంతో కీలకంగా నిలిచింది. పోలీసుల సహకారంతో కార్యక్రమాన్ని ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించగలిగారు.ఈ ఏడాది కూడా పోలీసుల సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణంలో విజయవంతం చేయాలనే లక్ష్యంతో యువత, గ్రామస్తులు ముందుకు సాగుతున్నారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా స్థానిక సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా ఆధ్వర్యంలో అందరి సహకారంతో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

రజనీ మార్క్ యాక్షన్ ఎలా ఉందంటే!



రజనీకాంత్ 'జైలర్' సినిమా ఆయన కెరీర్‌లోనే టాప్ గ్రాసర్‌గా నిలిచింది. దాదాపు 650కోట్ల పైచిలుకు వసూళ్లు రాబట్టిన సినిమా అది. సాధారణంగా సూపర్‌స్టార్ సినిమాకు అంచనాలు సహజం. అందునా ఆయన నటించిన బ్లాక్‌బస్టర్ 'జైలర్'కు సీక్వెల్ అనగానే మళ్లీ తెరపై టైగర్ ముత్తువేల్ పాండియన్ జూరీ చేసే హుకుం ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకొని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తలైవా అభిమానులతో పాటు సామాన్య ప్రేక్షకులు సైతం 'జైలర్ 2' కోసం ఆసక్తిగా ఎదురు చూశారు. ఎన్నో విడుదల తేదీలను మార్చుకున్న ఈ సినిమా ఎట్టకేలకు గురువారం విడుదలైంది. మరి 'జైలర్' స్థాయిలో 'జైలర్ 2' ఉన్నాడా? మళ్లీ టైగర్ ముత్తువేల్ పాండియన్ తనదైన స్టైల్‌లో తనదైన గ్రేస్‌తో వెండితెరను షేక్ చేశాడా? ఈ ప్రశ్నలకు సమాధానం కావాలంటే ముందు కథలోకి వెళ్లాలి...

కథ

రిటైర్డ్ జైలర్ ముత్తువేల్ పాండియన్ తన కొడుకుతోపాటు విలన్ వర్మ(వినాయకన్)ను కూడా చంపడంతో 'జైలర్' కథ ముగిసింది. ఇక తమ అనుచరుడైన వర్మను చంపిన వ్యక్తి కోసం ప్రమాదకరమైన కల్పక్ కుటుంబం (ఎస్.జె.సూర్య ఫ్యామిలీ) వెతకడం మొదలుపెట్టడంతో 'జైలర్ 2' కథ మొదలవుతుంది. ఓపెన్‌చేస్తే.. రిటైర్డ్ జైలర్ ముత్తువేల్ పాండియన్ ఓ సూపర్ మార్కెట్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తుంటాడు. తన కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ ప్రశాంతంగా జీవిస్తున్న ముత్తువేల్ పాండియన్ చుట్టూ కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో అనుకోని సమస్యలు చుట్టుకుంటాయి. గడిచిన సంఘటన ప్రతిఫలం ఇంకా తనను వెంటాడుతున్నదని, తన కుటుంబం సమస్యల్లో ఉన్నదని ముత్తువేల్‌కి అర్థమవుతుంది. దాంతో తను అలర్ట్ అవుతాడు. తనకోసం వెతుకుతున్న వాళ్లను ట్రాప్‌లోకి దించి, ఒక్కో సమస్యలను అధిగమించుకుంటూ, కల్పక్ కుటుంబాన్ని ముత్తువేల్ ఏ విధంగా అంతమొందించాడు? అనేది మిగతా కథ.

విశ్లేషణ

తొలి పార్ట్ ముగింపులోనే రాబోయే సమస్య గురించి డిస్కస్ చేశాడు దర్శకుడు నెల్సన్. ఆ సమస్యను ఎస్.జె.సూర్య కుటుంబం రూపంలో చాలా భయంకరంగా రివీల్ చేశాడు. తొలి పార్ట్‌లో ముత్తువేల్ పాండియన్ మాత్రమే ఆడియన్స్‌కి డైనోసార్‌లా కనిపించాడు. ఈ సెకండ్ పార్ట్‌లో విలన్‌లతో కలిపి ఓ జురాసిక్ పార్క్‌నే చూపించేశాడు నెల్సన్. తెరపై మానవరూపంలో ఉన్న డైనోసార్లు కొట్టుకున్నట్టుంది సినిమా. ఒక్కో సమస్యని అధిగమిస్తూ, ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటూ అద్భుతమైన స్క్రీన్‌ప్లేతో సినిమాను నడిపించాడు నెల్సన్. రజనీకాంత్‌ని శారీరకంగా ఆయన పెద్ద ఇబ్బంది పెట్టలేదు. కేవలం ఆయన చరిష్మాను, ఆయన స్టైల్‌ని, ఆయన ఆరాని మాత్రమే వాడుకుంటూ ఓ సూపర్‌స్టార్‌తో సినిమా ఎలా తీయాలో చూపించాడు నెల్సన్. టైగర్ చేతిలో ఆయుధాల్లా మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, హృతిక్‌రోషన్ అదరగొట్టేశాడు. వాళ్ల స్క్రీన్ ప్రెజన్స్ ఓ రేంజ్‌లో ఉంది. జాకీష్రాఫ్ క్యారెక్టర్ అంతగా ఆకట్టుకోలేదు. సినిమా ఆద్యంతం ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తోనూ ఎమోషనల్‌గా సాగింది. ముఖ్యంగా పరిస్థితులకు తగ్గట్టు వేరియేషన్స్ చూపిస్తూ తలైవా నటించిన తీరు సూపర్. నెల్సన్ స్క్రీన్‌ప్లే ఈ సినిమా ప్రాణం. ముఖ్యంగా క్లైమాక్స్, ప్రీ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాకే హైలైట్. అయితే.. 'జైలర్' ఫస్ట్ పార్ట్‌లో ఉన్నన్ని భావోద్వేగాలు సెకండ్ పార్ట్‌లో కనిపించవు. రజనీ మార్క్ ఎలివేషన్స్, అతిథి పాత్రలు అకట్టుకున్నా.. ఓ సందర్భంలో ఫస్ట్ పార్ట్‌నే చూస్తున్న ఫీల్ కలుగుతుంది. అభిమానులకు మాత్రం ఈ సినిమా విజువల్ ఫీస్టే.

నటీనటులు

జైలర్ మత్తువేల్ పాండియన్‌గా రజనీకాంత్ మరోసారి విశ్వరూపం చూపించారు. సీరియస్‌గా ఉంటూ కామెడీ పండించడం.స్టైలిష్‌గా యాక్షన్‌ని పండించడం.. ముఖ్యంగా కొడుకు విషయంలో తను చేసింది కుటుంబానికి తెలిసిన సందర్భంలో పలికించిన హావభావాలు నిజంగా సూపర్. ఆయనలోని కంప్లీట్ యాక్టర్‌ని ఇందులో చూడొచ్చు. ఇక విలన్ కల్పక్‌గా సూర్య తనదైన శైలిలో అదరగొట్టేశాడు. విద్యాబాలన్, మిథున్ చక్రవర్తి నెగిటీవ్ పాత్రల్లో అద్భుతంగా నటించారు.

సాంకేతికంగా..

రజనీకాంత్‌ని చూపించడంపై వందశాతం దృష్టిపెట్టాడు నెల్సన్. కథపై మాత్రం పూర్తిగా దృష్టిపెట్టలేదు. కథపై కూడా ఇంకాస్త వర్క్ చేస్తే సినిమా ఇంకా బాగా వచ్చేది. ఇక అనిరుధ్ ఆర్.ఆర్‌తో చెలరేగిపోయాడు. పాటలు కూడా వినడానికీ, చూడ్డానికి కూడా బావున్నాయి. ఎడిటింగ్, కెమెరా వర్క్ సమర్థనీయంగానే ఉన్నాయి. మొత్తంగా సూపర్‌స్టార్ల సమ్మేళనం ఈ సినిమా. మాస్ ప్రేక్షకులకైతే ఈసినిమా కన్నుల పంటే. తలైవా అభిమానులకైతే విందుభోజనమే అనాలి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609